# శిరిగిరి వెంకటేశ్వర్లు



వీరు సుబ్బమ్మ, రంగయ్య దంపతులకు 1946 వ సంవత్సరంలో జన్మించారు. ఒక్కరే సంతానం. వీరు పూర్వీకుల నుండి చేకూరపాడు లో స్థిరనివాసంగా ఉండేవారు. వ్యవసాయ కుటుంబం. నిజాయితీపరులు. అందరితో సరదాగా ఛలోక్తులు విసురుతూ ఉండేవారు. ఎవ్వరినీ నొప్పించని మనస్తత్వం. గుంటూరులోని A C College లో P U C వరకు చదివారు. విద్యార్థి నాయకుడిగా చురుకుగా ఉండేవారు.

ఒంగోలు పాల ఉత్పత్తిదారుల సమాఖ్యకు 1978 నుండి 1991 వరకు చేకూరపాడు గ్రామ శాఖ అధ్యక్షులుగా పని చేశారు.

శ్రీ వేణు గోపాల స్వామి పాఠశాల కమిటీ లో 1992 లో చేరి కార్యదర్శిగా వారు చనిపోయేనాటి వరకు పని చేశారు. వీరు 25.08.2023 న చనిపోయారు. వీరు పాఠశాల కార్యదర్శిగా ఉన్న కాలంలో ఉపాధ్యాయులతో కమిటీ సభ్యులతో ఎలాంటి అరమరికలు లేకుండా అందరిని సమన్వయ పరచుకొంటూ ఉండేవారు.